నేడు ఎన్ఎంఎంఎస్ పరీక్ష

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 23 : జిల్లాలో ఆదివారం నేషనల్ మీన్స్ కం మెరిట్ స్కాలర్‌షిప్ పరీక్షను నిర్వహించను న్నట్లు జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ రెడ్డి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో నాలుగు పరీక్ష సెంటర్లను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్ష ఉంటుందని వివరించారు.

బస్టాండ్ అభివృద్ధికి నిధులు కేటాయించాలి

మంత్రికి వినతిపత్రం అందజేస్తున్న ఎమ్మెల్యే యశస్వినీరెడ్డి

తొర్రూరు, నవంబర్ 23: తొర్రూరు బస్టాండ్ అభివృద్ధికి నిధులు కేటాయించాలని కోరుతూ బీసీ సంక్షేమ, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్‌కు హైదరాబాద్‌లోని క్యాంప్ కార్యాలయంలో పాలకుర్తి ఎమ్మెల్యే మామిడాల యశస్వినీరెడ్డి శనివారం వినతి పత్రం అందజేశారు. మంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు.

పిచ్చికుక్కదాడిలో ఆరుగురికి గాయాలు

మరిపెడ, నవంబర్ 23: మరిపెడ మున్సిపల్ కేంద్రంలో పిచ్చికుక్క స్వైరవిహారం చేసి ఆరుగురిని గాయపరిచిన ఘటన శనివారం జరిగింది. వివిధ పనులపై మున్సిపల్ కేంద్రానికి వచ్చిన సంజీవ, అనిల్, కొమిరెల్లి, నాగులు, దుర్గాప్రసాద్, సంజీవరెడ్డిను పిచ్చి కుక్క గాయపరిచింది. వెంటనే స్థానిక పీహెచ్‌సీలో చికిత్సపొందినట్లు బాధితులు తెలిపారు. అధికారులు మున్సిపల్ కేంద్రంలో ఊరకుక్కల బెడద నివారణకు చర్యలు చేపట్టాలని బాధితులు కోరుతున్నారు.

లైఫ్ సర్టిఫికెట్లు ఇవ్వాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 23 : మృతిచెందిన జర్నలిస్టుల కుటుంబ లబ్ధిదారులకు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టుల సంక్షేమ నిధి నుంచి ప్రతి నెల రూ.3వేల చొప్పున మీడియా అకాడమి ద్వారా అందించనున్నట్లు జిల్లా పౌర సంబంధాల శాఖ అధికారి రాజేంద్రప్రసాద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇందుకు లైఫ్ సర్టిఫికెట్ ఈనెల 26వ తేదీలోగా డీపీఆర్వో కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు.

పిల్లలు పుట్టడం లేదని..

ప్రశాంతి(ఫైల్)

పెద్దవంగర, నవంబర్ 23: పిల్లలు పుట్టడం లేదని వివాహిత ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన మండలంలోని చిట్యాలలో శనివారం జరిగింది. ఎస్సై క్రాంతికిరణ్ తెలిపిన వివరాల ప్రకారం.. అన్నపురం ప్రశాంతి (27) పిల్లలు పుట్టడం లేదని మనస్తాపంతో ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరేసుకొని మృతిచెందింది. మృతురాలి తల్లి మేడీ రమణమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

ఆర్థికసాయం

గార్ల, నవంబర్ 23: సీనియర్ ఫొటోగ్రాఫర్ శ్రీనివాస్‌రెడ్డి తండ్రిని కోల్పోయాడు. ఫొటో, వీడియోగ్రాఫర్ల అసోసియేషన్ సభ్యులు పరామర్శించి, ఆర్థికసాయం అందజేశారు. శ్రీరామ్, దుర్గాప్రసాద్, ప్రశాంత్, భాస్కర్, రవీందర్, సతీశ్, వీరన్న, రమేశ్ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లీనర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లీనర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.

NTW-326503

సంపాదించుకోవచ్చు

★ మీ ఇంటి వద్ద ఉండి రోజుకు 2 గం|| చేతివ్రాత ద్వారా నెలకు 10 వే||ల నుండి 15 వే||ల వరకు సంపాదించుకోవచ్చు. పూర్తి వివరములకు కాల్ చేయండి. సెల్: 6304484084.

NTK-325695

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

For Classified Ads
Please Contact...
9182777552
HANAMKONDA
9182777563
9182777961
WARANAGAL
9182777556
JAYASHANKAR BHUPALPALLY
9182777559
MULUGU
9182777135
MAHABUBABAD
9182777557
JANGAON
9182777565

ప్రజా వ్యతిరేక విధానాలు మానుకోవాలి

తొర్రూరు, నవంబర్ 23: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను మానుకోవాలని కార్మిక సంఘాల వామపక్ష నాయకుడు హోమ భిక్షపతి అన్నారు. శనివారం తొర్రూరు అర్అండ్‌బీ గెస్ట్‌హౌస్‌లో సమావేశమైన ఏఐటీయూసీ, సీఐటీయూ, టీయూటీఐ, వివిధ రైతు కార్మిక సంఘాల ప్రతినిధులు హాజరై ప్రసంగించారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు, కార్మిక, ప్రజావ్యతిరేక విధానాలకు నిరసనగా 26న జిల్లా కేంద్రాల్లో జరిగే నిరసనను జయప్రదం చేయాలని కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక సంఘాల సమావేశం నిర్ణయించారు. డిమాండ్ల సాధన కోసం నవంబర్ 15 నుంచి 25 వరకు విస్తృత ప్రచార కార్యక్రమంలో భాగంగా ఆదివారం తొర్రూరు మండలంలో రైతులు, వ్యవసాయ కూలీలు, కార్మికులను కలిసి మోదీ ప్రభుత్వ విధానాలను వివరించాలని తీర్మానించారు. మధ్యాహ్నం భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. 26న కలెక్టరేట్ ముందు జరిగే నిరసన ధర్నాకు పెద్ద ఎత్తున కార్మికులు, రైతులు కూలీలు తరలిరావాలని పిలుపునిచ్చారు. కార్మిక సంఘాల నాయకులు భిక్షపతి, రవి, యాకుబ్, సాయిలు, ఎల్లయ్య, షరీఫ్, లక్ష్మణ్, శ్రీను, వెంకట్‌రెడ్డి, సంతోష్ పాల్గొన్నారు.

కరపత్రాలను ఆవిష్కరిస్తున్న కార్మిక సంఘం నాయకులు

శానిటేషన్‌పై ప్రత్యేకంగా దృష్టిసారించాలి

కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్

విద్యార్థుల స్టడీ రూమ్ పరిశీలిస్తున్న కలెక్టర్ అద్వైత్ కుమార్‌సింగ్

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 23 : జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో శానిటేషన్, తాగునీరు, విద్యుత్ సరఫరాపై అధికారులు ప్రత్యేకంగా దృష్టి సారించాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ అన్నారు. శనివారం కలెక్టరేట్‌లోని సమావేశం మందిరంలో ఎంఈవోలతో సమీక్ష నిర్వహించారు. పాఠశాల విద్యార్థులకు వసతి గృహాల్లో రుచికరమైన భోజనం అందించాలన్నారు. పరిశుభ్రంగా, ఆహ్లాదకరంగా ఉండేలా చేయాలన్నారు. విద్యార్థుల చదువు, వ్యక్తిగత వైఫల్యాలపై, ప్రతి సబ్జెక్టుపై ప్రత్యేక శ్రద్ధ వహించి బోధించాలన్నారు. ఈ విద్యా సంవత్సరంలో పది ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించేలా కృషి చేయాలన్నారు. ఎంఈవోలు, ఏఎంవో ఆజాద్, వివిధ పాఠశాల హెచ్ఎంలు పాల్గొన్నారు.

రెడ్యాల ఆశ్రమ బాలుర వసతిగృహం తనిఖీ

జిల్లాలోని వసతిగృహాల్లో మరుగుదొడ్లను శుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అద్వైత్ కుమార్ సింగ్ వార్డెన్లను ఆదేశించారు. శనివారం మండలంలోని రెడ్యాల ఆశ్రమ బాలుర వసతిగృహాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల డైనింగ్ హాల్, తరగతి గదులు, వంటశాల, హాస్టల్ పరిసరాలను పరిశీలించారు. చెత్త లేకుండా శుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని హెచ్ఎం, వార్డెన్‌ను ఆదేశించారు. మెనూ ప్రకారం భోజనం అందించాలని సూచించారు. విద్యార్థులతో పాఠశాల విద్యా బోధన గురించి అడిగి తెలుసుకున్నారు. వార్డెన్ మోహన్‌నాయక్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాణ్యమైన భోజనం అందించాలి

మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న ఇన్‌చార్జి తహసీల్దార్

కేసముద్రం: వసతిగృహంలో విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని ఇన్‌చార్జి తహసీల్దార్ ఎర్రయ్య అన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మండలంలోని కేజీబీవీలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. కేసముద్రం విలేజీలోని కొనుగోలుకేంద్రాన్ని తనిఖీ చేశారు. కేసముద్రం విలేజీలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు. ఆర్ఐ సౌజన్య ఉన్నారు.

జనగణనలో బీసీ కుల గణన చేయాలి

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న శంతన్ రామరాజు

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 23 : దేశ జనగణనలో బీసీ కులగణన చేయాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి శంతన్ రామరాజు అన్నారు. శనివారం పట్టణంలోని అంబేద్కర్ సెంటర్‌లో ఈనెల 25న జరిగే బీసీల సమరభేరీ పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఆయన మాట్లాడుతూ దేశ ఆర్థిక వ్యవస్థకు బీసీలు వెన్నెముకగా ఉన్నారని, దేశంలో బీసీలు అన్ని రంగాల్లో వెనుకబడి ఉన్నారని తెలిపారు. విద్య, ఉద్యోగ పదోన్నతుల్లో బీసీలకు తీవ్ర అసమానతలు ఎదురవుతున్నాయని, కేంద్రంలో బీసీ మంత్రిత్వ శాఖ లేకపోవటం సిగ్గుచేటని, వెంటనే బీసీలకు సమ ప్రాధాన్యం కల్పించాలని డిమాండ్ చేశారు. ఉపేంద్రాచారి, సోమన్న, పైండ్ల యాకయ్య, అవేత్ కుమార్, సురేశ్ పాల్గొన్నారు.

యువకుడి విద్యుత్ షాక్

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 23 : ఓ యువకుడు విద్యుత్ షాక్‌కు గురైన ఘటన మండలంలోని ముడుపుగల్‌లో శనివారం మధ్యాహ్నం జరిగింది. గ్రామానికి చెందిన జేరిపోతుల యాకయ్య తన పొలం కోసేందుకు కోత మిషన్ తీసుకువచ్చాడు. కరెంట్ వైర్లు కిందికి ఉన్నాయని ట్రాన్స్‌ఫార్మర్ ఆఫ్ చేసేందుకు ఫ్యూజ్ తీస్తుండగా షాక్ కొట్టింది. వెంటనే పట్టణంలో ఓ ప్రైవేట్ హాస్పిటల్‌కు తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు. కాగా, పట్టణంలోని ప్రైవేట్ హాస్పిటల్‌లో చికిత్సపొందుతున్న యాకయ్యను ఎమ్మెల్సీ తక్కళ్లపల్లి రవీందర్‌రావు పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు.

నిబంధనల ప్రకారం కొనుగోలు చేయాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 23 : ప్రభుత్వ నిబంధనల ప్రకారం ధాన్యం కొనుగోలు చేయాలని అదనపు కలెక్టర్ వీరబ్రహ్మచారి అన్నారు. శనివారం మండలంలోని ముడుపుగల్‌లో ఉన్న కొనుగోలు కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ రైతులు శుద్ధి చేసిన ధాన్యాన్ని సరైన తేమ ఉండేలా చూసుకొని మార్కెట్‌కు తరలించాలన్నారు. కాంటాలు వేసిన ధాన్యాన్ని వెంటనే లారీల్లో తరలించాలన్నారు. మండల, జిల్లా అధికారులు నిరంతరం సెంటర్లను పర్యవేక్షించాలన్నారు. ఏపీఎం తిలక్, సిబ్బంది పాల్గొన్నారు.

డీఈవోకు ఎస్టీయూ నాయకుల సన్మానం

డీఈవోను సన్మానిస్తున్న ఎస్టీయూ నాయకులు

తొర్రూరు, నవంబర్ 23: జిల్లా విద్యాశాఖ అధికారిగా ఇటీవల బాధ్యతలు చేపట్టిన ఎ.రవీందర్‌రెడ్డి శనివారం ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు కొరవి సుధాకరాచారి ఆధ్వర్యంలో జిల్లా కమిటీ నాయకులు సన్మానించారు. ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు సుధాకరచారి మాట్లాడుతూ జిల్లాలో ఉన్న పాఠశాలల్లో సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని కోరినట్లు తెలిపారు. ఎస్టీయూ నాయకులు యాకూబ్‌రెడ్డి, చంద్రమౌళి, శకుంతల, శ్రీను, హైమావతి పాల్గొన్నారు.

చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి

కేసముద్రం, నవంబర్ 23: విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణిస్తే ఉద్యోగ అవకాశాలు ఎక్కువగా ఉంటాయని మార్కెట్ చైర్మన్ గంట సంజీవరెడ్డి అన్నారు. మండలంలోని కల్వల గ్రామ ప్రభుత్వ పాఠశాలలో 68వ ఎస్‌జీఎఫ్ రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలను డీఈవో రవీందర్‌రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసంతోపాటు ఆరోగ్యంగా ఉంచుతాయన్నారు. రాష్ట్ర స్థాయి నెట్‌బాల్ పోటీలకు సహకరించిన లింగాల పిచ్చయ్య, పొడేటి దినేష్, భూక్య రాంచంద్రునాయక్ సన్మానించారు. ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు కళ్లెం వీరారెడ్డి, ఎస్సై మురళీధర్‌రాజు, మానిటరింగ్ అధికారి మందుల శ్రీరాములు, రాష్ట్ర పరిశీలకులు రమణ, కృష్ణమూర్తి, రమేశ్, పీఈటీలు రాజేందర్, శంకర్, ఐలయ్య ఉన్నారు.

కార్తిక మాసంలో అన్నదానం గొప్పది

తొర్రూరు, నవంబర్ 23: కార్తిక మాసంలో అయ్యప్ప స్వాములకు అన్నదానం చేయడం ఎంతో గొప్పదని హరిహరక్షేత్రం శ్రీ అయ్యప్పస్వామి దేవాలయంలో ఆలయ నిర్వాహకుడు దారం ప్రసాద్ అన్నారు. శనివారం అయ్యప్ప ఆలయ ట్రస్ట్ సభ్యులు, వ్యాపారవేత్త ఇమ్మడి రాంబాబు – గీతారాణి దంపతులు స్వామి వారికి పూజలు చేసి అయ్యప్ప స్వాములకు అన్నప్రసాద వితరణ చేశారు. వారు మాట్లాడుతూ అయ్యప్ప మాలధరించడం దైవచింతన పెంచుతుందన్నారు. ఆలయ పూజారులు రంజిత్, వెంకటరమణ, మధు, శ్రీనివాస్, శేఖర్, బట్టి కమల్, వీరన్న, రాము, శ్రీనివాస్, రజిని, వాసు, సుధీర్ పాల్గొన్నారు.

ఘనంగా సత్యసాయిబాబా జయంతి

కురవి, నవంబర్ 23: ఆధ్యాత్మిక కార్యక్రమాలు మానసిక ప్రశాంతత కలిగిస్తాయని జడ్పీ డిప్యూటీ సీఈఓ నర్మద అన్నారు. మండల కేంద్రంలోని ప్రశాంతి నిలయంలో శ్రీ సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో భగవాన్ సత్యసాయిబాబా 99వ జయంతి వేడుకల్లో నర్మద దంపతులు హాజరయ్యారు. అర్చకుడు బుక్కమఠం వీరన్న ఆధ్వర్యంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిగాయి. సత్యసాయి సేవా సమితి ఆధ్వర్యంలో జడ్పీ డిప్యూటీ సీఈవో దంపతులు, పూజారి బుక్కమఠం వీరన్నను సత్కరించారు. సత్యసాయిసేవాసమితి కురవి కన్వీనర్ సీహెచ్ శ్రీనివాస్ దంపతులు, నిర్వాహకుడు గండెపల్లి తిరుమలరావు, సేవాసమితి బాధ్యులు యశ్వంత్‌శర్మ, శ్రీరాం ఓంప్రకాశ్, కర్నాటి మోహన్‌రావు, వేమిశెట్టి సంతోష్, బత్తిని నర్సయ్య పాల్గొన్నారు.

ఓటు హక్కు నమోదు చేసుకోవాలి

దంతాలపల్లి, నవంబర్ 23: పద్దెనిమిదేళ్లు నిండిన యువతీ యువకులు ఓటు హక్కు నమోదు చేసుకోవాలని ఆర్డీవో రమేశ్ సూచించారు. శనివారం మండలంలోని పెద్దముప్పారంలో పోలింగ్ కేంద్రాలను పరిశీలించారు. పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించి విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలన్నారు. వంట నిర్వాహకులు పరిశుభ్రత పట్టిస్తూ తాజా కూరగాయలు, బియ్యం వండి మంచి ఆహారాన్ని అందించాలని తెలిపారు. తహసీల్దార్ చంద్ర రాజేశ్వర్, ఆర్ఐ నజీముద్దీన్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కరాటేలో సానియాకు రెండు వెండి పతకాలు

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 23: పట్టణంలోని మహర్షి విద్యాలయంలో మూడో తరగతి చదువుతున్న విద్యార్థి మహ్మద్ సానియా కరాటేలో ప్రతిభ కనబరిచింది. శనివారం గోవాలోని పెడెం స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో నిర్వహించిన 24వ ఎఫ్ఎస్‌కే కరాటే పోటీల్లో అత్యుత్తమ ప్రతిభతో రెండు వెండి పతకాలు సాధించింది. కళాశాల కరస్పాండెంట్ సుధా అర్జున్‌రెడ్డి, ఉపాధ్యాయులు ఆమెకు అభినందనలు తెలిపారు.

హాస్పిటల్‌లో ధరల పట్టికను ప్రదర్శించాలి

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 23 : ప్రైవేట్ హాస్పిటల్ ఆవరణలో ధరల పట్టికను ప్రదర్శించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి మురళీధర్ అన్నారు. శనివారం పట్టణంలోని పలు ప్రైవేట్ హాస్పిటళ్లను తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ ఫైర్ సేఫ్టీ పరికరాలను అమర్చుకోవాలన్నారు. క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ ప్రకారం నమోదు చేయించుకోవాలన్నారు. డాక్టర్లు వెంకన్న ప్రసాద్ పాల్గొన్నారు.

డేటా ఎంట్రీకి సర్వర్ ప్రాబ్లమ్

బయ్యారం: మండల పరిషత్‌లో డేటా ఎంట్రీ చేస్తున్న ఆపరేటర్లు

బయ్యారం, నవంబర్ 23: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే ఫారాల డేటా ఎంట్రీకి సర్వర్ సమస్యతో ఆపరేటర్లు ఇబ్బంది పడుతున్నారు. ప్రభుత్వం ఈ నెల 9 నుంచి సర్వే చేపట్టగా మండలంలోని 29 గ్రామపంచాయతీల్లో సుమారు 15వేల కుటుంబాల సర్వే పూర్తి చేశారు. వీటిని ఆన్‌లైన్‌లో పొందుపరిచేందుకు మండల పరిషత్ కార్యాలయం, కొత్తగూడెం, నామాలపాడులో ఏర్పాటు చేసిన నమోదు సెంటర్లలో డేటా ఎంట్రీ చేస్తున్నారు. కుటుంబ వివరాలను ఎంట్రీ చేసే క్రమంలో సర్వర్ సమస్య తలెత్తడంతో పేజీకి సంబంధించిన అన్ని డిలీట్ అవుతున్నాయి. దీంతో ఆపరేటర్లకు ఇబ్బందిగా మారి సమయం వృథా అవుతోంది.

పకడ్బందీగా చేయాలి

డోర్నకల్: సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే డేటా ఎంట్రీ పకడ్బందీగా నిర్వహించాలని ఎంపీడీవో శ్రీనివాసరావు అన్నారు. శనివారం ఎంపీడీవో కార్యాలయంలో డేటా ఎంట్రీ ప్రక్రియను పరిశీలించారు. డేటా ఎంట్రీలో తప్పులు దొర్లకుండా చూడాలని సూచించారు. ఎంపీవో మీర్జా మున్వర్ భేగ్, పంచాయతీ కార్యదర్శులు నరేశ్, లోకేశ్, సందీప్, అన్వర్ పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలకు రెడ్యా పరామర్శ

నర్సింహులపేట: మృతురాలి చిత్రపటం వద్ద నివాళులు అర్పిస్తున్న మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్

నర్సింహులపేట/ దంతాలపల్లి, నవంబర్ 23: డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ శనివారం పలువురు బాధిత కుటుంబాలను పరామర్శించారు. బీఆర్ఎస్ నర్సింహులపేట మండల ఉపాధ్యక్షుడు గుండమల్ల రవికుమార్ సతీమణి యశోద(45) మృతిచెందడంతో బొజన్నపేటలో మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్ బాధిత కుటుంబాన్ని పరామర్శించారు. మృతురాలి చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. బీఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు వెంకన్న, నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, రమేశ్, యాకన్న, వెంకటసాయిలు, అశోక్ ఉన్నారు. దంతాలపల్లి మండలం గున్నెపల్లికి చెందిన కాయితోజు అనసూర్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా శనివారం మాజీ ఎమ్మె ల్యే రెడ్యానాయక్ ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. బీఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, నాగిరెడ్డి వెంకట్‌రెడ్డి, కుమారస్వామి, యాకసాయిలు, రమేశ్, శ్రీను, ఉమేశ్, శ్రీపాల్, నాగయ్య, అయిలయ్య పాల్గొన్నారు.

జిల్లా కేంద్రంలో నిరసన జయప్రదం చేయాలి

కురవి: మాట్లాడుతున్న సీఐటీయూ జిల్లా కార్యదర్శి ఉపేందర్

కురవి/ కేసముద్రం/ మరిపెడ, నవంబర్ 23 : కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ కోరారు. మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో శనివారం సంయుక్త కిసాన్ మోర్చా, కార్మిక సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం వ్యవసాయ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు కడియం సత్యం అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ సంస్థల ప్రయోజనం కోసం దేశాన్ని తాకట్టు పెడుతోందన్నారు. రైతాంగ, కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ 25వ తేదీన మండల కేంద్రాల్లో, 26వ తేదీన జిల్లా కేంద్రాల్లో జరిగే నిరసనలను జయప్రదం చేయాలని కోరారు. నాయకులు మల్లేడి కోటయ్య, నల్లపు సుధాకర్, పోతుగంటి మల్లయ్య, సామ పాపయ్య, ఎస్‌కే కే మల్సూర్, కట్ల కిష్టయ్య పాల్గొన్నారు. కాగా, కేసముద్రం మండల కేంద్రంలో నిర్వహించిన కార్మిక సంఘం సమావేశంలో కార్మిక సంఘాల నాయకుడు ఆవుల కట్టయ్య మాట్లాడారు. ఈనెల 26న జిల్లా కేంద్రంలో జరిగే ధర్నాకు రైతులు అధిక సంఖ్యలో హాజరుకావాలని పిలుపునిచ్చారు. మేక వీరన్న, చొప్పరి శేఖర్, కంచ వెంకన్న, శివారపు శ్రీధర్, కన్మంతరెడ్డి భాస్కర్‌రెడ్డి, గొడిశాల వెంకన్న, నీరటి జలేందర్, మంద భాస్కర్ ఉన్నారు. మరిపెడ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు అల్వాల వీరయ్య మాట్లాడారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి ఏడాది కావస్తున్నా ఆరు గ్యారెంటీలు అమలు కావడంలేదన్నారు. పార్టీ నాయకులు మధుసూదన్, రాజన్న, లచ్చయ్య, రాజశేఖర్, మమత ఉన్నారు.

జిల్లా పోలీస్ అధికారులకు రివార్డ్స్

డీజీపీ చేతులమీదుగా రివార్డులు అందుకుంటున్న మహబూబాబాద్ రూరల్ సీఐ సర్వయ్య, బయ్యారం ఎస్సై తిరుపతి, మరిపెడ ఎస్సై సతీష్‌గౌడ్

మహబూబాబాద్ రూరల్/ బయ్యారం/ మరిపెడ, నవంబర్ 23 : తెలంగాణ రాష్ట్ర డీజీపీ కార్యాలయంలో శనివారం నిర్వహించిన రివార్డ్ మేళాలో జిల్లా పోలీస్ అధికారులు డీజీపీ జితేందర్ చేతులమీదుగా రివార్డ్స్ అందుకున్నారు. వారిలో రూరల్ సీఐ సర్వయ్య, మరిపెడ ఎస్సై సతీష్, బయ్యారం ఎస్సై తిరుపతి ఉండగా ఎస్పీ సర్వయ్య అభినందించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ గంజాయి కేసుల్లో మానుకోట జిల్లాకు ఎక్కువ కన్విక్షన్స్ రావటంపై అభినందనలు తెలిపారు. ఒక కేసులో దోషికి శిక్ష పడాలంటే కోర్టు డ్యూటీ ఆఫీసర్ నుంచి స్టేషన్ అధికారుల వరకు సాక్షులను ప్రవేశ పెట్టడం, దర్యాప్తులో ఎంతో శ్రమ పడాల్సి ఉంటుందన్నారు.

లగచర్ల గిరిజన రైతులకు రక్షణ కల్పించాలి

మాట్లాడుతున్న జిల్లా ఐద్వా అధ్యక్షురాలు కవిత

డోర్నకల్, నవంబర్ 23: లగచర్ల గిరిజన మహిళా రైతులకు ప్రభుత్వం వెంటనే రక్షణ కల్పించాలని ఐద్వా సంఘం జిల్లా అధ్యక్షురాలు కందునూరి కవిత డిమాండ్ చేశారు. శనివారం మండలంలోని పెరుమాండ్ల సంకీసలో అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం(ఐద్వా) గ్రామ కమిటీ తొమ్మిది మందితో వేశారు. ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలన్నారు. వృద్ధాప్య పెన్షన్ రూ.4వేలు, గృహలక్ష్మి పథకం కింద మహిళలకు రూ.2500, కల్యాణ లక్ష్మి పథకంలో తులం బంగారం కూడాఇవ్వాలని డిమాండ్ చేశారు. డోర్నకల్ ఐద్వా సంఘం అధ్యక్షురాలు బొబ్బ లక్ష్మి, శెట్టి జయమ్మ, స్వాతి, వరలక్ష్మి, గండు, సరోజ, పద్మావతి పాల్గొన్నారు.

యూటీఎఫ్ మహాసభలు జయప్రదం చేయండి

కురవి, నవంబర్ 23: తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (టీఎస్ యూటీఎఫ్) మహబూబాబాద్ జిల్లా 5వ మహాసభ డిసెంబర్ 1వ తేదీన మండలం కేంద్రంలోని వీరభద్ర ఫంక్షన్ హాల్‌లో నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఎ మురళీకృష్ణ తెలిపారు. మండల కేంద్రంలో సంఘం బాధ్యుడు ఎం.ప్రవీణ్‌కుమార్ అధ్యక్షతన జరిగిన మండల మహాసభలో ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చావ రవి ముఖ్య అతిథులుగా హాజరవుతారని తెలిపారు. జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్‌కే.యాకూబ్, జిల్లా కార్యదర్శి పి.మంజుల, జిల్లా ఆడిట్ కమిటీ సభ్యుడు హరినాయక్, మండల ప్రధాన కార్యదర్శి కె.రాజశేఖర్, ఉపాధ్యక్షుడు శైలజ, కార్యదర్శులు ప్రదీప్, మాధవి, సురేష్, ఆడిటర్ బాబు, సలీం, రమ్య, బాలరాజు, వరప్రసాద్, భాస్కర్ పాల్గొన్నారు.

చిన్నగూడూరు: ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే రామచంద్రూనాయక్

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి

మరిపెడ/ చిన్నగూడూరు/ కురవి, నవంబర్ 23: కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలని డోర్నకల్ ఎమ్మెల్యే రామచంద్రునాయక్ అన్నారు. ఐకేపీ, పీఏసీఎస్ ఆధ్వర్యంలో మరిపెడ మండలం వీరారం, ఎల్లంపేట, చిన్నగూడూరు మండల కేంద్రం, గుండంరాజుపల్లి, జయ్యారం, విస్సంపల్లి, కురవి, సీరోలు మండలాల పరిధి కొత్తూరు(సీ), తట్టుపల్లి, సూధనపల్లి, తాళ్లసంకీస, నేరడ, అయ్యగారిపల్లి, కాంపల్లి, సీరోలులో ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను ఎమ్మెల్యే ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ ధాన్యం తేమ శాతాన్ని పరిశీలించి తక్షణమే కాంటా వేయాలన్నారు. గిట్టుబాటు ధరతోపాటు రూ.500 బోనస్ అందిస్తున్నట్లు తెలిపారు. రేషన్ షాపుల్లో సన్నబియ్యం అందించేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందని పేర్కొన్నారు.

ఎద్దుకు అంత్యక్రియలు

ఇనుగుర్తి, నవంబర్ 23: ప్రమాద వశాత్తు వ్యవసాయబావిలో పడి మృతిచెందిన ఎద్దుకు అంత్యక్రియలు చేశారు. మండల కేంద్రానికి చెందిన రైతు అనుగుల నర్సయ్య, నిర్మల దంపతులు తెలిపిన వివరాల ప్రకారం.. శనివారం తమ ఎద్దుతో నాగలి కట్టి మక్కజొన్న విత్తనాలు మధ్యాహ్నం వరకు వేసి భోజనానికి వెళ్లి వచ్చేసరికి వ్యవసాయ బావిలో పడి మృతిచెందిందని తెలిపారు. ఆతర్వాత ఎద్దు బావిలో మృత్యువాత పడి కనిపించిందని వారు కన్నీటి పర్యంతమై చెప్పారు. బావిలో నుంచి తీసి గొయ్యి తవ్వించి అంత్యక్రియలు నిర్వహించి ఖననం చేశారు. దాని విలువ సుమారు రూ.70వేలు ఉంటుందని రైతు దంపతులు తెలిపారు.

క్రీడలు మనోధైర్యాన్ని పెంచుతాయి

ప్రారంభిస్తున్న జిల్లా సంక్షేమ శాఖ అధికారి శిరీష

మహబూబాబాద్ రూరల్, నవంబర్ 23 : క్రీడలు మనోధైర్యాన్ని పెంచుతాయని జిల్లా సంక్షేమ శాఖ అధికారి శిరీష అన్నారు. శనివారం పట్టణంలోని ఎన్టీఆర్ స్టేడియంలో దివ్యాంగులకు జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ దివ్యాంగులకు మానసిక స్థైర్యాన్ని, ఉల్లాసాన్ని కలిగించేందుకు ఏటా క్రీడా పోటీలను నిర్వహించనున్నట్లు తెలిపారు. క్యారమ్, చెస్, ఖోఖో, షాట్‌పుట్, రన్నింగ్, వీల్‌చైర్ పోటీలు నిర్వహించారు. జిల్లా స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపనున్నట్లు తెలిపారు. క్రీడా పోటీల్లో దివ్యాంగులు ఉత్సాహంగా పాల్గొన్నారు. స్పోర్ట్స్ ఆఫీసర్ జ్యోతి, పీఈటీలు, దివ్యాంగుల అసోసియేషన్ సభ్యులు ఉపేందర్, సయ్యద్ ఖాజా, యాకుబ్‌పాషా, రషీదా, సాగర్, రాజు, వెంకన్న, సమ్మయ్య పాల్గొన్నారు.

గ్రూప్-2 ఎగ్జామ్స్‌పై అవగాహన

మరిపెడ, నవంబర్ 23: మున్సిపల్ కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కెరీర్ గైడెన్స్ సెల్, ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో గ్రూప్–2 పరీక్షలపై శనివారం అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ జీవన్‌కుమార్ మాట్లాడుతూ పోటీ పరీక్షలకు ప్రిపేర్ అవుతున్న వారు ప్రణాళిక ప్రకారం చదవాలన్నారు. కెరీర్ గైడెన్స్ సెల్ ఇన్‌చార్జి వెంకటరమణ, వెంకటయ్య, సుబ్రహ్మణ్యం, సెట్‌రామ్, వరలక్ష్మి ఉన్నారు.

లేబర్‌కోడ్‌లు రద్దు చేయాలని వామపక్షాల ధర్నా

బయ్యారం: తహసీల్దార్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న వామపక్షాల నాయకులు

గార్ల: నెహ్రూ సెంటర్‌లో రాస్తారోకో చేస్తున్న సీపీఎం, న్యూడెమోక్రసీ, బీఆర్ఎస్ నాయకులు

బయ్యారం, నవంబర్ 23: కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ చట్టాలను రద్దు చేయాలని కోరుతూ వామపక్ష పార్టీల (సీపీఎం, సీపీఐ, ఎన్డీ) ఆధ్వర్యంలో శనివారం మండల కేంద్రంలో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. నాయకులు గౌని ఐలయ్య, మండా రాజయ్య, సూర్యం, వెంకటేశ్వర్లు, శ్రీను మాట్లాడుతూ కార్మికులకు నష్టం కలిగించే లేబర్ చట్టాలను కేంద్ర ప్రభుత్వం వెంటనే రద్దు చేయాలని, లేకుంటే ఉద్యమం ఉద్రిక్తం చేస్తామని హెచ్చరించారు. వెంకటేశ్వర్లు, మదార్, నాగేశ్వర్ రావు, కలింగరెడ్డి ఉన్నారు.

రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలి

గార్ల: కేంద్ర ప్రభుత్వ రైతు వ్యతిరేక విధానాలను ప్రతిఘటించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు కందునూరి శ్రీనివాస్, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, న్యూడెమోక్రసీ నాయకులు జీ సక్రు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని నెహ్రూసెంటర్ సీపీఎం, బీఆర్ఎస్, న్యూడెమోక్రసీ పార్టీల ఆధ్వర్యంలో రాస్తారోకో చేశారు. వారు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మతోన్మాదాన్ని పెంచి పోషిస్తోందన్నారు. కార్మికుల హక్కులను కాలరాస్తూ లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందన్నారు. నాయకులు అలవాల సత్యవతి, ఈశ్వర్‌లింగం, సంపాల వెంకన్న, రామకృష్ణ, గాజుల గణేశ్, లోకేశ్వర్‌రావు పాల్గొన్నారు.

రైతు వ్యతిరేక బిల్లులపై 26న నిరసన

నర్సింహులపేట: ధరల నియంత్రణలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని కార్మిక సంఘాల నాయకులు ఆరోపించారు. శనివారం మండల కేంద్రంలోని తహసీల్దార్‌కు వినతి పత్రం అందించారు. వారు మాట్లాడుతూ రైతు వ్యతిరేక బిల్లులపై 26న జిల్లా కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశంలో నరేంద్రమోదీ, రాష్ట్రంలో సీఎం రేవంత్‌రెడ్డి, కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు అవలంబిస్తున్నాయన్నారు. కార్మిక, రైతు ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను సవరించాలన్నారు. నాలుగు లేబర్ కోడ్ బిల్లులు, 2022 విద్యుత్ బిల్లును రద్దు చేయాలన్నారు.

తహసీల్దార్‌కు వినతి

చిన్నగూడూరు : వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని తాహసీల్దార్ కార్యాలయంలో ఆర్ఐ వెంకన్నకు శనివారం వినతి పత్రం అందించారు. సీఐటీయూ జిల్లా నాయకుడు మోహన్ మాట్లాడుతూ ఉపాధి హామీలో పని దినాలను 200కు పెంచి రోజు కూలీ రూ.600 చెల్లించాలన్నారు. కాంట్రాక్ట్ విధానాన్ని రద్దు చేసి ఔట్‌సోర్సింగ్ కార్మికులను పర్మనెంట్ చేయాలన్నారు. అన్ని వ్యవసాయ ఉత్పత్తులకు సరైన గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. రహీంపాషా, రాజు, వెంకన్న, అభి ఉన్నారు.